# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 25 డిసెంబర్ 2024 , పేజీలు 06


## తాండూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


2వ పేజీలో



## గ్రామపంచాయతీ గార్ టాక్స్ నమ్మొద్దు

**తలమడుగు డిసెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్:**

ఆన్లైన్ సమస్యలు ఉన్నాయి కానీ సమస్య ఉన్న ఇల్లు దగ్గర వదిలేసి మరో ఇంటిని సర్వే చేయొద్దు కొంచెం టైం తీసుకుని



అయినా సరైన పద్ధతిలో మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. తలమడుగు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో తెలుసుకోవడానికి స్వయంగా జిల్లా పాలన అధికారి రాజర్షి షా ఆకస్మిక తనిఖీ మంగళవారం రోజు మండల కేంద్రం ,గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ సర్వేలు పకడ్బందీగా అంగుళం తప్పు చెయ్యకుండా.. మిగితా2లో

## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ

# వేగవంతం చేయాలి

**◆ రైతుల సంక్షేమం కోసం జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలు ◆ 317 కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యాన్ని కొనుగోలు ◆ కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ ◆ సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ◆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేసి మాసాంతంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరాలు, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, సహకార శాఖల అధికారులు, మ్యాట్రిక్ ఆయిల్పామ్ సంస్థ ప్రతినిధి ఉదయ్కుమార్లతో



వరిధాన్యం కొనుగోలు, ఫర్టిలైజర్, రైతుభీమా, పంట మార్పిడి, ఉద్యానవన -పట్టుపరిశ్రమ అభివృద్ధి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలు కేటాయించి 317 కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని, అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ( మిగితా...2లో )

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామ సమీపంలో గల తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల-కళాశాలను ఆకస్మికంగా సందర్శించి వంటశాల, ఆహార సామాగ్రి నాణ్యత, మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి ప పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులను వినియోగించాలని, కాలం చెల్లిన వస్తువులను ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, ప్రతి పాఠశాల, వసతి గృహంలో నూతన మెనూ పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు శుద్ధ జలాన్ని అందించాలని, మూత్రశాలలు, సౌచాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. గురుకుల పాఠశాల అద్దె భవనంలో ఉన్నందున పూర్తిస్థాయి వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. చలికాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థినుల గైర్హాజరు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కొరకు కేటాయించిన భూమిని పరిశీలించారు.




## అడవి తల్లి ఒడిలో ప్రకృతి అందాలు

**- మరో ఊటీని తలపిస్తున్న కడెం కావ్వాల్ ప్రకృతి అందాలు - కుటుంబ సభ్యులతో కలిసి హాలిడేస్ ఎంజాయ్ చేస్తున్న పర్యాటకులు**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



అడవి అందాలకు నిలయం కవ్వల్ అడవులు శీతాకాల ప్రారంభం అవడంతో రాత్రి 9 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు కవ్వాల్ అడవుల్లో చలి తీవ్రత అధికంగా వుంది. అయితే మంచిర్యాల,నిర్మల్,అదిలాబాద్ మూడు జిల్లాలకి వెళ్ళే ముచ్చటైన కూడలి కడెం మండలంలోని లక్ష్మి పూర్ ,ఉడుంపూర్, ఇందన్పెల్లి గ్రామాలకు మధ్యలో ఉంటుంది. అటుగా ఉదయం,రాత్రి వెళ్ళే ప్రయాణికులకు,పర్యాటకులకు ఆ కూడలి వద్ద చలి తీవ్రత దృష్ట్యా అక్కడి అందాలను తిలకిస్తూ ఈ ప్రాంతం మరో ఊటీల ఉంది అంటూ కొనియాడుతున్నారు. అదే విధంగా క్రిస్మస్ సెలవులు రావడంతో పర్యాటకులు కడెం అందాల్ని చూడటానికి వస్తున్నారు. కడెం ప్రాజెక్టు, ఐ లవ్ కావ్వల్ , వాచ్ టవర్ , కవ్వల్ అడవుల్లో పర్యాటకులు విహరిస్తూ, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం, చేస్తూ హాయిగా ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు.



# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పటి వరకు 15 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రైతుభీమా పథకంలో అర్హులైన లబ్దిదారుల కుటుంబాలకు అందించవలసిన పరిహారం చెల్లింపులో ప్రత్యేక దృష్టి సారించాలని, నామిని కూడా మృతి చెందినట్లయితే నిబంధనల ప్రకారం సంబంధిత ధృవపత్రాలను పరిశీలించి పరిహారం చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి జిల్లాలో పంట సాగుకు డి.ఎ.పి., ఎరువులు, ఇతర అవసరమైన వాటిని జిల్లాలో సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అందుబాటులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్, జైపూర్ మండలాల పరిధిలో సాగులో ఉన్న ఆయిల్పామ్ తోటలకు సంబంధిత లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని, ఒకే రకమైన పంట సాగుతో భూసారం నష్టపోతామని, ఈ క్రమంలో ప్రత్యామ్నాయ, వాణిజ్య, కూరగాయల సాగు ద్వారా పంట మార్పిడితో భూసారం పెంపొందించవచ్చని, తద్వారా అధిక దిగుబడి పొందవచ్చని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించి పంట మార్పిడి ద్వారా కలిగే లాభాలను వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవసరమైన మెళకువలు అందించాలని, లాభదాయకమైన దిగుబడి సాధించేందుకు సలహాలు, సూచనలు అందించడంతో పాటు వ్యవసాయ విస్తరణాధికారులు తమ ఫోటో, లైవ్ లొకేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ గార్ టాక్స్ నమ్మొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

జాగ్రత్తగా చేయాలని ఆన్లైన్ సమస్యలు ఉన్న కొంచెం వెయిట్ చేసైనా పనిని పూర్తి చేయాలని కోరారు. గ్రామపంచాయతీ ఇస్తున్న గార్ టాక్స్‌ను నమ్మి వివరాలు నమోదు చేసుకోవద్దని ఇంటి స్థలానికి సంబంధించిన పూర్తి పత్రాలను చూశాక ఒకే ఇంట్లో ప్రజాపాలనలో ఇల్లు కోసం ఎన్ని అప్లికేషన్లు వచ్చాయో ఒక్కొక్కటిగా ఇంటి యజమానులను పంచాయతీ కార్యదర్శి అడగాలని గ్రామం గురించి పంచాయతీ కార్యదర్శి ఎక్కువ తెలియకపోవచ్చు కాబట్టి ఇందిరమ్మ కమిటీలో ఉన్న వాళ్లకు పూర్తిగా తెలుసు కావున వాళ్ల నిర్ణయాలు తీసుకొని పకడ్బందీగా పేదలకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఫోటోలు కూడా సరైన విధంగా తీసుకోవాలని పెంకుటిల్లున్న, రేకుల ఇల్లు ఉన్న స్లాబ్ బిల్డింగ్ ఉన్న ఏ ఇల్లు ఉన్న స్థలం దగ్గర ఫోటో ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. ఇంటి స్థలం కోసం ఖాళీ స్థలం చూపిస్తేనే సర్వే చేయాలి. తలమడుగు పంచాయతీ కార్యదర్శి గజానంద్ ప్రతి వాళ్లు ఉన్న స్థలంలోనే ఇల్లు కట్టుకుంటాం ప్రస్తుతం ఉన్న దాన్ని తీసేసి కట్టుకుంటామని చెప్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు కలెక్టర్ అలాంటి వాటిని కూడా నమోదు చేసుకోవాలి కానీ ముందు అవకాశం మరి ఎక్కువ పేదరికంలో గుడిసెలలో ఉన్న వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రశ్నకు సమాధానాన్ని ఇచ్చారు. అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలనలో 1 లక్ష 97 వేల మంది ఇళ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని ఇప్పటివరకు 40% పూర్తి చేశామని రెండో తారీకు లోగా ఎలాగైనా మొత్తం పూర్తి చేసేలా అధికారులకు నివేదికలు పంపుతామని ఈరోజు ఉదయం టెలికాన్ఫరెన్స్ అధికారులతో పెట్టడం జరిగిందని అన్నారు. ఇప్పుడు చేస్తున్న సర్వేయర్ గ్రామాలలో మున్సిపాలిటీలలో రెండో తారీకు లోపు పూర్తి చేశాక మరోసారి 5% శాతం సూపర్ చెక్ జరుగుతుంది దీనికి మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో లు మళ్లీ పూర్తిస్థాయిలో సర్వే ను ఎలా చేశారో పరిశీలించాక ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారు. తదానంతరం విడుతల వారీగా ఇల్లు సాంక్షన్ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా మేము చూస్తామని పేర్కొన్నారు. వీరి వెంట తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, పిఓపిఆర్డి వినోద్, పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే కమిటీ సభ్యులు తదితరులున్నారు.



# తాండూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బెల్లంపల్లి, డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలంలో మంగళవారం రోజున ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పర్యటించారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని రెచిని నుండి గంపలపల్లి వరకు రెండున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. బీటి రోడ్డు నిర్మాణానికి మూడు కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అదే గ్రామంలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. తాండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి కాలనీలో 5 లక్షల రూపాయలతో మంజూరైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మండలంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,ఆర్డీవో హరికృష్ణ ,తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్,ఎంపీడీవో శ్రీనివాస్, సీనియర్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజీ రోడ్ లోని అలఫోర్స్ స్మార్ట్ స్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలఫోర్స్ స్మార్ట్ స్కూల్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పండగల ద్వారా సుఖ సంతోషలు వెల్లువిరుస్తుంది అని అన్నారు. యేసు క్రీస్తు శాంతి కి చిహ్నం అని, సుఖ సంతోషాలకు నిలయమని అన్నారు. యేసు చూపిన దారిలో ప్రజలు నడిచి తమ జీవితాలను సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలు సంట క్లాస్ వేష ధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పిల్లల, పాలుగోన్నారు.



# డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సమగ్ర న్యాయం ...జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సమగ్ర న్యాయం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి డిజిటల్ విధానం, వర్చువల్ విచారణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు డిజిటల్ విధానం -వర్చువల్ విచారణ ద్వారా సమగ్ర న్యాయం పొందవచ్చని, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో సాంకేతికత ఆవశ్యకత, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వినియోగదారుల హక్కులపై అవగాహన, సంబంధిత అంశాలకు మరింత అందుబాటులో ఉండేలా చేపట్టవలసిన చర్యలపై వివరించారు. వినియోగదారుల కోసం వర్చువల్ విచారణలు, ఆన్లైన్ ఫిర్యాదు దాఖలు, డిజిటల్ వనరుల ప్రయోజనాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. వినియోగదారులకు సమగ్ర న్యాయం జరిగేలా డిజిటల్ యాక్సెస్ను నిర్ధారించడంలో ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు, ఎల్.పి.జి. సంఘం ప్రతినిధులు, వినియోగదారుల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

**లక్షెటిపేట రూరల్,సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర క్యాబినెట్లో అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ చేయాలని, బిజెపి భారతదేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని, అమిత్ షా తన అగ్రకుల అహంకార బుద్ధిని విడనాడాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన లక్షెట్టిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. బిజెపి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకమైన పార్టీ అని బీసీ, ఎస్సీ , ఎస్టీలు బిజెపికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తోగరు రాజు ఘర్ష రవీందర్ మినుముల శాంతి కుమార్ పెండం రాజు వేల్పుల ప్రేమ్ సాగర్ పెండం సత్తన్న కుమార్ రాజశేఖర్ దమ్మ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 27న హైదరాబాదులో జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు మంగళవారం కలెక్టరేట్ లోని తన



ఛాంబర్ లో కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నుండి 550 మంది రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలని తెలిపారు. విద్యార్థులకు టీషర్ట్లు, టోపీలు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పిఈటి సెక్రెటరీ భోజన్న, పిడి భూమన్న, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయం వద్ద భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ

### - ఆలయాన్ని దర్శించుకున్న పలువురు నాయకులు

**కడెం,డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో హనుమాన్ మందిర విగ్రహ ప్రారంభోత్సవం, హనుమాన్ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా మంగళ వారం ఆలయం వద్ద కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళలు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ పూజలో పాల్గొన్నారు. అంతకు ముందు శాంతి పాఠం, గణపతి పూజ, ధ్వజ సంస్కార పూర్వ ధ్వజ ప్రతిష్ట , తదితర పూజలు ఆలయ పురోహితుడు చంద్ర శేఖర వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ పూజలలో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అంతరం ఆలయం వద్ద వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం ఆలయం వద్ద భజన కార్యక్రమన్ని నిరచించారు. ఈ కార్యక్రమలలో గ్రామ పురోహితుడు చంద్ర శేఖర వర్మతో పాటు,భక్తులు,గ్రామస్తులు, నాయకులు, పలువురు పాల్గొన్నారు.

### ఆలయాన్ని దర్శించుకున్న పలువురు నాయకులు

కడం మండలంలోని మసాయిపేట గ్రామంలో జరుగుతున్న హనుమాన్ మందిర విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ బీజేపీ మండల అధ్యక్షులు కాశవేని శ్రీనివాస్ హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు . వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, ఆలయ కమిటీ చైర్మన్ దినకర్ రెడ్డి తో పాటు ఆలయ సభ్యులు శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో బిఆర్ఎస్ , బీజేపీ పార్టీ కదం మండల సినియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



### కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో

# సేంద్రియ పదార్థాల చిరు ఆహార కేంద్రం ప్రారంభం

**- సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చు**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో సేంద్రియ పదార్థాల చిరు ఆహార కేంద్రాన్ని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి కాలంలో సేంద్రియ పంట ఉత్పత్తుల ఆహార పదార్థాలకు విలువ పెరిగిందని తెలిపారు. ఈ




ఆహార పదార్థాలను నిరంతరం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. వినూత్నంగా సేంద్రియ ఉత్పత్తులతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను ప్రారంభించడం ద్వారా ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆహార పదార్థాలను రుచి చూశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఏఓ అంజి ప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నుమాయిష్ (ఎగ్జిబిషన్) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కేంద్రంలో నుమాయిష్ (ఎగ్జిబిషన్) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కేంద్రంలో నుమాయిష్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 5వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజుల పాటు, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లాలో మొట్టమొదటిసారిగా నుమాయిష్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నుమాయిష్ నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నుమాయిష్ లో జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో హస్తకళలు, పెయింటింగ్స్,చేతివృత్తులు,వ్యవసాయ ఉత్పత్తులు,మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు,పుస్తకాల స్టాల్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఔత్సాహికులైన ప్రజల నుంచి కూడా తమ పేర్లను నమోదు చేయడం ద్వారా వారి ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లా చరిత్రను తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను ఆకర్షించే విధంగా వాల్ పోస్టర్లు ఏర్పాటు చేసి, అందమైన లైటింగ్ తో ముస్తాబు చేయాలని, అధికారులంతా సమన్వయంతో పనిచేసి నుమాయిష్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా నూతన ఉత్పత్తులను వెలుగులోకి తేవడమే కాకుండా,జిల్లా ఖ్యాతిని మరింత పెరుగుతుందన్నారు. జిల్లా ప్రముఖులందరిని ఈ నుమాయిష్ కార్యక్రమానికి ఆహ్వానించాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నా కళ్యాణి,డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓపి. రామారావు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డిఎస్ఓ కిరణ్ కుమార్,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ పాఠశాలలో పోషకుల సమావేశం

**భైంసా టౌన్,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాలలో సోమవారం1 నుండి 3వ తరగతి విద్యార్థుల పోషకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 308 విద్యార్థులకు గాను 235 మంది పోషకులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా పీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎల్.కిషన్ జి,కార్యకారిణి సభ్యులు పురస్తు గోపాలకృష్ణ,పాఠశాల కార్యదర్శి కటకం




సాయినాథ్,గురుకృపా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి చూపేలా చొరవ తీసుకోవాలని పోషకులకు,ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వకూడదని,వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు."మాతృ హస్తేన భోజనం"లో భాగంగా పిల్లలతో కలిసి భోజనం చేశారు.అంతేకాకుండా "నేషనల్ ఫార్మర్స్ డే"సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో రైతు బజార్ ను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా పోషకులు విద్యార్థుల నుండి పండ్లు,కూరగాయలు,ఆకు కూరలు,డ్రై ఫ్రూట్,సలాడ్ లు కొనుగోలు చేశారు.పిల్లల అభ్యసనం పట్ల పోషకులు పూర్తి స్థాయిలో సంతోషం వ్యక్తం చేశారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్,అకడమిక్ ఇంచార్జీ ఎస్.పోతన్న తెలిపారు.



## నూతనంగా నిర్మించిన ఎస్ టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని కోటి రూపాయలతో నిర్మించిన ఎస్ టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నూతన భవనాన్ని బెల్లంపల్లి నియోజకవర్గ



ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలో మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పెరియార్ రామస్వామి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### - బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూర్కర్

**వాంకిడి డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

పెరియార్ రామస్వామి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బిఎస్ ఐ. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి 145వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా, సామాజిక వేత్తగా పెరియార్ రామస్వామి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తీవ్ర అంటరానితనం ఉన్న ఆ కాలంలో అస్పృశ్యత నిర్మూలనకు ఆయన చేసిన పోరటం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. పంచశీల సూత్రాలను ఆలపించి



మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జైరాం ఉప్రె. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విలాస్ ఖోబ్రగడె, రాజేంద్ర ప్రసాద్, రోషన్, ప్రతాప్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కొలాం సంఘ నాయకులు కొలవార్ సంఘంపై చేస్తున్న ఆరోపణలు అర్థరహితం

**బెల్లంపల్లి, డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కొలాం సంఘం నాయకులు కొలవార్ సంఘంపై చేస్తున్న ఆరోపణలు అర్ధ రహితమని కొలవార్ సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని కోలావార్ భవన్ లో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమసంఘం కోసం పోరాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచన్న పై విమర్శలు సరైనవి కావన్నారు. కోలాం సంఘం వారు చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపురి రఘు,రాష్ట్ర యువజన నాయకులు గోగు రాజన్న, రాష్ట్ర కార్యదర్శి, సిడం శంకర్, కార్యదర్శి ఆష్టి చందు, రాష్ట్ర నాయకులు కోడిపె శంకర్,మంచిర్యాల జిల్లా యువజన సంగం అధ్యక్షుడు మాడె స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి జంపం శ్రీకాంత్, నేన్నెల మండల అధ్యక్షుడు జంపం శ్రీను, బెల్లంపల్లి మండల అధ్యక్షులు నాయిని స్వామి,ఉపాధ్యక్షుడు గోలిశెట్టి వెంకట స్వామి, కార్యదర్శులు నాయిని రవి,అన్నం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## బోసి పోతున్న మూడు జిల్లాల ముచ్చటైన కూడలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్, అదిలాబాద్, మంచిర్యాల మూడు జిల్లాలను కలిపే ముచ్చటైన కూడలి ఖానాపూర్ నియోజక వర్గంలో నీ లక్ష్మీపూర్, ఇందనపల్లి, ఉడుంపూర్ గ్రామాల మధ్యలో వుంటుంది. ఇక్కడ నుండి కొన్ని వేల మంది నిత్యం ప్రయాణం చేస్తుంటారు. కానీ ఇక్కడ ప్రయాణికులు, పర్యాటకుల నిమిత్తం అధికారులు,ప్రభుత్వం ఇక్కడ మూడు జిల్లాల రాకపోకలను తెలిపే గోడపై రాతలు



తొలగిపోయిన పట్టించుకోవడం లేదు. అంతకు ముందు ఎంతో స్పష్టంగా కనపడిన మూడు జిల్లాల పేర్లు ఇప్పుడు కనపడకుండా పోయేసరికి ప్రయాణికులు నాటి రోజులే బావున్నాయి అంటూ పాత జ్ఞాపకాల్ని నెమరు వేసుకుంటున్నారు. ఇకనైనా స్థానిక ఎంఎల్ఏ,అధికారులు స్పందించి మూడు జిల్లాల కూడలి వద్ద పర్యాటకులు, ప్రయాణికుల నిమిత్తం గోడలపై రాతలు, మంచి ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఇంటికీ ఉచిత కరెంటు అందిస్తున్నాం

### - అర్హులకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### - ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్,సూర్య మేజర్ న్యూస్ :**

మారుమూల గ్రామాలతో పాటు పట్టణ కేంద్రాలలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 200 యూనిట్ల కరెంటును అందిస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూరు మండలం చాందూరి గ్రామ పంచాయతీ పరిధిలోని నీలగొంది గ్రామంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి



రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. నీలగొంది గ్రామ ప్రజలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని,తన కష్ట కాలంలో గ్రామ ప్రజలు అన్ని విధాలుగా అండగా నిలిచారని, జీవితాంతం ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా పై దుకాణాలలో తనిఖీ చేసిన అటవీ అధికారులు

**జన్నారం,డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలం కిష్టాపూర్ పొనకల్ గ్రామాలలో గల దుకాణాలను అటవీ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. చైనాకు చెందిన మాంజాదారం విక్రయించవద్దని అవకాశం ఉంటుందని దీంతో ప్రాణాపాయాలు జరిగే అవకాశం ఉంటుందని దుకాణదారులకు అటవీ అధికారులు హితబోధ చేశారు. ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తే ప్రాణాలతో చెలగాటం ఆడినట్లేనని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని విక్రయించకూడదని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి అన్నారు. చైనాకు చెందిన మాంజ చాలా ప్రమాదకరమని ఈ దారంతో గతంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారనె విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా జన్నారం రేంజ్ గొండు గూడా బీట్ లో ప్లాస్టిక్ ను తొలగించారు. ఈ తనిఖీలలో బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, పరమేష్, లాల్ బాయ్ తదితరులు ఉన్నారు.



## అమిత్ షా వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

### - అమిత్ షాను భర్తరఫ్ చేయాలి.

### - పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**




పార్లమెంట్లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నిరసనగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని బెల్లంపల్లి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ విరుద్ధంగా ఉన్నాయని ఇవి అంబేద్కర్ చూపిన మార్గాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్య సమానత్వం మరియు న్యాయం వంటి విలువల కోసం తాము పోరాడుతామని స్పష్టం చేశారు. అమిత్ షాను భర్తరఫ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు దళిత సంఘాల నాయకులు కుంభాల రాజేష్, కాసర్ల యాదగిరి, దుర్గం గోపాల్, ఎలిగేటి శ్రీనివాస్, సబ్బని రాజనర్సు, ఎల్తూరి శంకర్, ఉండ్రాళ్ల మల్లయ్య, దోలే సురేష్, ఎరుకల శ్రీనివాస్, పిక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ సెడ్ నిర్మాణనికి భూమి పూజచేసిన ఎంపిడిఓ. ప్రవీణ్ కుమార్

**వాంకిడి ,డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

మహిళలు ప్రభుత్వం నుంచి కల్పిస్తున్న స్వయం ఉపాది అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని చిచ్చుపల్లి గ్రామానికి చెందిన మహిళకు ఐకేపీ నుంచి వెయ్యి కోళ్ల పెంపకానికి మంజూరైన పౌల్ట్రీ షెడ్ నిర్మాణానికి మంగళవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందుతూ సాధికారత దిశగా నడవాలని అన్నారు. ఉపాధి హామీ నిధుల నుంచి కోళ్ల ఫారం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం దాబా, సవాతి, నవేధర, దొడ్డిగూడ జీపీలలో జరుగుతున్న నర్సరీ పనులను పరిశీలించారు. బ్యాగ్ ఫిల్లింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించి తప్పిదాలు జరగకుండా సర్వే నిర్వహించాలని అన్నారు. సర్వేకు సంబంధించి కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏపివో శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.



# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం.డెబోజిత్ బౌరా,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. సురేష్, నాబార్డ్ డి.డి.ఎం.అబ్దుల్ రవూఫ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.మురళీమోహన్రావు, టి.జి.బి. ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్‌లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్-2024 వరకు పంట రుణం క్రింద 1097 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 1604 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 385 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 184.67 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 14.06 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 2054 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 12 వేల 249 మందికి 103.65 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 3 వేల 865 స్వయం సహాయక సంఘాలకు గాను 380 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 237 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకం క్రింద 335 యూనిట్లకు రుణ సదుపాయం కల్పించడం జరిగిందని, ప్రధానమంత్రి స్వనిధి పథకం క్రింద మొదటి విడతలో 16 వేల 987 యూనిట్లు, 2వ విడతలో 9 వేల 566 యూనిట్లు, 3వ విడతలో 1 వేయి 636 యూనిట్లకు రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 82 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.



ప్రధానమంత్రి జనధన్ పథకం క్రింద 3 లక్షల 34 వేల 52 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 9 వేల 243 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 2 లక్షల 82 వేల 464 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 805 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 101 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## క్రిస్టమస్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 25వ తేదీన క్రిస్టమస్ పండుగను ప్రజలందరూ శాంతియుత వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం. గార్డెన్ లో ప్రభుత్వం తరఫున జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలలో ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి రమాదేవిలతో కలిసి పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల, మత, ప్రాంత విభేదాలు లేకుండా జిల్లాలో అన్ని పండుగలను ప్రజలంతా కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని, క్రిస్టమస్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.



సమాజంలోని అన్ని మతాలను గౌరవించాలని, యేసు ప్రభువు చూపిన మార్గంలో ప్రయాణించి అహింస పద్ధతిని అవలంబించాలని, ఎదుటివారిపై గౌరవభావం కలిగి ఉండాలని, ప్రేమ, అనురాగాలను పంచాలని తెలిపారు. యువత సన్మార్గంలో నడిచి తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, ప్రజా ప్రతినిధులు, చర్చ్ ఫాదర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## మృతురాలి కుటుంబానికి ఎంఎల్ఏ పరామర్శ

**బెజ్జూర్,డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని అందుగులగూడ గ్రామానికి చెందిన తొర్రెం వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో ఆసిఫాబాద్ పోస్ట్ మెట్రిక్ వసతిగృహంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ



పాల్వాయి హరీష్ బాబు మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్,బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ,నాయకులు రాజారాం,పాపయ్య,తిరుపతి,బిక్షపతి,మోహన్,రాకేష్,దిలీప్, రామయ్య పాల్గొన్నారు.

---

### వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ

## ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

### - టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ ) జిల్లా అధ్యక్షులు దేగ సత్యం - లక్షెట్టిపేటలో టి యూ డబ్ల్యూ జే (ఐ జే యూ ) సభ్యత్వ కార్యక్రమం - పలు పత్రికల నుండి 25 మంది పాత్రికేయులు యూనియన్ సభ్యులుగా నమోదు

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జే యూ ) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్, ప్రెస్ క్లబ్ భవన్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



చేపట్టారు. మండలంలోని పలు పత్రికలకు చెందిన 25 మంది పాత్రికేయులు యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా టీ యూ డబ్ల్యూ జే అధ్యక్షులు దేగ సత్యం మాట్లాడుతూ.. యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్ట్‌ల సేవలను అందరూ గుర్తించేలా పాటుపడతామన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ భవన్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని జర్నలిస్టులందరూ ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.అంతకుముందు ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర,జిల్లా కమిటీ నాయకులను స్థానిక ప్రెస్ క్లబ్ పాత్రికేయులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి వంశీ కృష్ణ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి పారువెల్లి సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు పేరం రమేష్,స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, పాత్రికేయులు పాల్గొన్నారు.

---

## మత్తుకు యువత-జీవితం చిత్తు

### - మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం- వ్యసనాలకు దూరంగా ఉందాం

**ముధోల్,డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని రబింద్రా ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలుఅవుతున్నారని,తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని,సిగరెట్, గంజాయి,గుట్కా,తంబాకు,వైన్,కొకైన్,వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.”ఆరోగ్యమే మహాభాగ్యమని”విద్యార్థులు లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నరని కావున విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి,ఉన్నత లక్ష్యాలను చేరుకొని తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని తెలియజేశారు.

అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల మాటలు వింటూ శ్రద్ధగా చదువుకొని వారికి సమాజంలో మంచి పేరు తెచ్చిపెట్టే మంచి పిల్లలుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు




మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి,మిగతా ప్రతినిధులను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బైంసా మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి, కరస్పాండెంట్ రాజేందర్,డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్న నేపథ్యంలో జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా యాప్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జలశక్తి అభియాన్, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన సి.సి. రోడ్లు, భీమారంలో కోతులు, కుక్కల బెడద తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను పూర్తి స్థాయిలో సేకరించి ప్రభుత్వ యాప్లో స్పష్టంగా నమోదు చేయాలని, ఏ ఒక్క దరఖాస్తుదారుడి వివరాలు తప్పకుండా ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఉన్న ప్రాంతాలలో రిజిస్టర్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, గ్రామపంచాయతీల పరిధిలో కొనసాగుతున్న సి.సి. రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో జల శక్తి అభియాన్ క్రింద జల్ సంచాయ్- జన్ భాగీరథి కార్యక్రమంలో భాగంగా



మార్చి 9, 2024 నుండి చేపట్టిన పనులకు సంబంధించి శాఖల వారీగా వివరాలు సేకరించి, ఇట్టి సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా జల్ సంచాయ్ పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. భూగర్భ జల శాతాన్ని పెంపొందించే విధంగా జల వనరులను వినియోగించుకోవాలని, గ్రామపంచాయతీల పరిధిలో చెక్యమ్లు, అమృత్ సరోవర్ ప్రాంతాలు, ఉద్యానవన మొక్కల పెంపకం ఉన్న ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలలో ఇంకుడు గుంతలు, త్రాగునీటి వనరులు ఉన్న ప్రాంతాలు, ఓపెన్ వెల్స్ తదితర నీటి సమృద్ధిగా గల ప్రాంతాల సంబంధించి ఫోటోలు అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కొరకు మండలంలో 2 వేల చదరపు గజాల స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ఆస్తి పన్నులను సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. జిల్లాలోని భీమారం మండలంలో కోతులు, వీధికుక్కల బెడద నివారించేందుకు సాధారణ నిధుల నుండి నగదు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్**

పిల్లలు, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అంగన్వాడి భవన నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పి వి టి జి గ్రామాలలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎంపికైన అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలల నిర్మాణం, భవనాలకు రంగులు, పిల్లలకు ఆట వస్తువులు సమకూర్చడం వంటి పనులను వెంటనే చేపట్టాలని తెలిపారు. భవనాల మరమ్మత్తు పనులకు అవసరమైన ప్రతిపాదనలను ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేసి అనుమతులు పొందాలని సూచించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, సి డి పి ఓ లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మజర్ బర్త్డే చేసిన ఎమ్మెల్యే

**తలమడుగు డిసెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ నియోజకవర్గంలో సోషల్ మీడియాలో ఎప్పుడు వినిపించే పేరు బీఆర్ఎస్ మజర్ ఈయన చేసే సోషల్ మీడియాలో చర్చలు సమస్యలపై అంశాలు దాదాపుగా టిఆర్ఎస్ పార్టీలో ప్రతి



సాదాసీదా నాయకుడి నుంచి స్టేట్ నాయకులు వరకు మెప్పు పొందారు అంతేకాదు గత కొన్ని రోజుల కింద పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లాంటి రాష్ట్ర నాయకుడు సైతం ఆయనను పొగిడిన రోజులు ఉన్నాయి అలాంటి యువ సోషల్ మీడియా నాయకుడి పుట్టినరోజును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెంట పి ఆర్ ఓ గా ఉంటూ ఆయనకు అన్ని విధాల సహాయపడుతూ ఉంటాడు ఆయన పుట్టినరోజు తెలుసుకొని స్వయంగా ఎమ్మెల్యే ఇంటికి పిలిచి శాలువాతో సత్కరించి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసి సోషల్ మీడియాలో బోథ్ నియోజకవర్గం పేరు మారుమోగిపోతుంది ఇకనుంచి కూడా మన నియోజకవర్గం నీ కృషి వాళ్ల ముందుకు సాగాలని కోరడం జరిగింది కదా అనంతరం ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,బజార్ హత్నూర్ మండల కన్వీనర్ రాజారాం, ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ రమేష్, యువ నాయకులు సోమేష్, మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సభ్యులు అక్షయ్, మనిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - పోలీస్ స్టేషన్ను సందర్శించిన డీసీపీ భాస్కర్

**బెల్లంపల్లి డిసెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలోని తాండూర్ పోలీస్ స్టేషన్ను డీసీపీ భాస్కర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. 100 డయల్ కేసుల్లో తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు,పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, తాండూర్ సిఐ కుమార స్వామి,తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్,మాదారంఎస్సై సౌజన్య సిబ్బంది ఉన్నారు.




# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు జనసేన పార్టీ మద్దతు

**నిర్మల్,డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

గత 15 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిర్మల్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకేట మహేష్ బాబు మండిపడ్డారు. ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేసి పీఎఫ్,పెన్షన్,జీవిత భీమా సౌకర్యం,పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల ఉద్యోగులకు అండగా నిలిచి భవిష్యత్తులో జరగబోయే పోరాటానికి మద్దతుగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఈ సమస్య ను తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం తో మాట్లాడి ఏపీ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తామని కోరడం జరిగింది.

# ఓపెన్ విద్యా విధానంతో విద్యావంతులను తయారు చేస్తున్న ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గంగాధర్

**కుంటాల,డిసెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సగ్గం గంగాధర్ గత 5 సంవత్సరాల నుండి మధ్యలో చదువు మానేసిన వారికి,రాజకీయ నాయకులకు,యువతకు,పత్రిక విలేకరులకు ఓపెన్ విద్యా విధానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారికి పరీక్షలకు హాజరయ్యేలా కృషి చేస్తూ ఎంతోమంది విద్యావంతులను తయారు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఓపెన్ విద్యా విధానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ తమ విద్యాభివృద్ధికి దోహదపడిన గంగాధర్ కృషి వెలకట్టలేనిది అని తెలిపారు.

